TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 266 | శనివారం ,మే 31 ,2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5






# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**కాన్పూర్,మే 30:**

ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పుర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు.

2లో..



## ఫ్లై ఓవర్‌పై వాహనదారుడికి ఫిట్స్.. మంత్రి సీతక్క మానవత్వం

**హైదరాబాద్:**
ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కాదు.. అధికారంలో ఉన్నప్పుడు తన శైలి ఒకటేనని మరోసారి నిరూపించుకున్నారు మంత్రి సీతక్క. గతంలో ఎన్నో సందర్భాల్లో ప్రజలు కష్టాలు పడ్డ సమయంలో సీతక్క ఉదారతను చాటుకున్న సంగతి మనకందరికీ సుపరిచితమే. అయితే అప్పుడు ఆమె ప్రతిపక్షంలో ఉన్నారు.

2లో..

## 2004లోనే చంద్రబాబు చరిత్ర ముగిసింది: జగదీష్ రెడ్డి



**సూర్యాపేట:**
మహానాడులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఖండించారు. 2004లోనే తెలంగాణలో చంద్రబాబు చరిత్ర ముగిసిపోయిందన్నారు. చంద్రబాబు వల్లే హైదరాబాద్ అభివృద్ధి జరిగింది అనడం హాస్యాస్పదం అని సెటైరికల్ కామెంట్స్ చేశారు.
మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తాజాగా మాట్లాడుతూ..'మహానాడులో చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం. టీడీపీ మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకు?.

## చైనా త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సమానమైన ఇంజినీరింగ్ అద్భుతం కాళేశ్వరం: కేటీఆర్

- తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శం - కేటీఆర్
- కాళేశ్వరం = త్రీ గోర్జెస్ డ్యామ్ స్థాయి ప్రాజెక్టు
- 3 ఏళ్లలో ప్రాజెక్టు పూర్తి, 45 లక్షల ఎకరాలకు సాగునీరు
- మిషన్ భగీరథ ద్వారా 1 కోటి ఇళ్లకు మంచినీరు
- అభివృద్ధి-సంక్షేమంలో సమతుల్యత
- పాలనలో వికేంద్రీకరణ, విధానాలకు ప్రాధాన్యం
- బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025లో కేటీఆర్ ప్రసంగం



**హైదరాబాద్:**
దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు.

2లో



## 'ఈటెల బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారు'

**హైదరాబాద్:**
బీఆర్ఎస్, బీజేపీ ఒప్పందాన్ని ఎమ్మెల్సీ కవిత బహిర్గతం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేసీఆర్, కిషన్ రెడ్డిల లోపాయకారి ఒప్పందంతోనే బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించారంటూ విమర్శలు గుప్పించారు మహేష్ గౌడ్. ముందుగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ అధినాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

2లో

## కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

- బిఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మా మాకు పట్టలేదు
- పదేళ్ల దోపిడీ చేసి...ఉద్యమకారులను అన్యాయం చేశారు
- కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్నచరిత్ర వారిది
- దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి
- పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు



**హైదరాబాద్,మే 30:**
కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్÷-లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్ధంగా బిజెపి లేదని స్పష్టం చేశారు.

2లో..

## హైదరాబాద్: దాబాలో రూ.3 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



**హైదరాబాద్:**
సైబరాబాద్ పరిధిలో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. కిలోన్నర హెరాయిన్‌ను ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షాద్‌నగర్ సమీపంలోని ఓ దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్నారు. హెరాయిన్‌తో పాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ సీజ్ చేశారు. రూ.3 కోట్లకు పైగా విలువ చేసే డ్రగ్స్‌ను ఎస్‌వోటీ స్వాధీనం చేసుకుంది. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వివరాలను మీడియాకు వెల్లడించారు.

మిగతాది 2లో

## 'కాంగ్రెస్‌కు ముని మనవడు వయస్సున్న పార్టీ మీద”



**హైదరాబాద్:**
గాంధీ కుటుంబం గురించి బీజేపీ నేతలు తప్పుగా మాట్లాడుతున్నారంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. నిజాయితీ, నీతి, త్యాగం, ప్రేమ కల్గిన గాంధీ కుటుంబం నుంచి వచ్చిన ఒక నేత రాహుల్ గాంధీ అని జగ్గారెడ్డి అన్నారు. అటువంటి వారిపై బీజేపీ నేతలు ఇష్టారీతిన మాట్లాడటం తగదన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు గౌరవం ఇస్తానని, కానీ ఆయన లిమిట్స్ దాటి మాట్లాడుతున్నారంటూ హెచ్చరించారు. కిషన్ రెడ్డి మొట్టికాయలకు రఘునందన్ మైండ్ బ్లాండ్ అయ్యిందని ఎద్దేవా చేశారు జగ్గారెడ్డి.

**సర్దార్ పటేల్ మావాడు అంటున్నారు...**

'1885 లో కాంగ్రెస్ ఆవిర్భవించింది... బీజేపీ పుట్టింది 1980. కాంగ్రెస్ చరిత్రకు బీజేపీ చరిత్రకు వంద ఏళ్ళ తేడా ఉంది. బీజేపీ పుట్టి కేవలం 45 ఏళ్ళు అయింది. కాంగ్రెస్‌కు ముని మనవడు వయస్సున్న పార్టీ మీద. మోతీలాల్ నెహ్రూ , జవహర్ లాల్ నెహ్రూ , ఇందిరా గాంధీ ... వీరంతా స్వాతంత్ర్యానికి ముందు పుట్టిన వారే. మోదీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ ,రఘునందన్ రావు స్వాతంత్యం తర్వాతే పుట్టారు.రఘునందన్ రావు చరిత్ర తెలుసుకో... రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి నీది కాదు.

మిగతాద్ది 2 లో

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం ,మే 31 ,2025

# సంపాదకీయం

## స్వీయ విధ్వంసక విధానాలు

మొన్న జనవరి నుంచీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పాలన చూస్తున్నవారికి రేపో మాపో ఆయన మహాద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటారన్న భ్రమలు తొలగిపోయి చాన్నాళ్లయి వుంటుంది. నిన్న మొన్నటి




నిర్ణయాల కన్నా ఆయన తాజాగా ప్రకటించిన విధానం ఎంత అధ్వాన్నంగా వున్నదో బేరీజు వేసుకోవటమే ఇప్పుడు మిగిలింది. విద్యార్థుల్ని, వృత్తిగత నిపుణుల్ని భయాందోళనల్లో పడేసే బుధవారం నాటి నిర్ణయం ఈ కోవలోనిదే.చదువుల నిమిత్తం జారీచేసే వీసాలకు సంబంధించిన ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపేస్తూ అమెరికా ప్రభుత్వం తీసు కున్న ఆ నిర్ణయం మన దేశం నుంచి వెళ్లదల్చుకున్న లక్షలమంది విద్యార్థుల్ని అయోమయంలోకి నెట్టింది. ఇందులో బిజినెస్ స్కూళ్లలో చదవదల్చుకుని, చేస్తున్న ఉద్యోగాలకు రాజీనామా చేసి ఎదురుచూస్తున్నవారు కూడా వున్నారు.ఇప్పటికే వీసా ఇంటర్వ్యూలకు తేదీలు ఖరారైనవారి పరిస్థితి కొంత మేలు. అక్కడ చదువుకునే యోగంవుందో లేదో ఫలానా తేదీకల్లా తెలిసిపోతుందన్న ఆశయినా వారికుంటుంది. కానీ ఇంటర్వ్యూ కోసం ఎదురుచూస్తున్నవారికి తిరిగి ఆ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందో... వుంటుందో, వుండదో తెలియదు. ఎంపిక ప్రక్రియకు అనుసరించ బోయే నిబంధనలు అన్ని రకాల వారినీ కలవరపరుస్తున్నాయి.విద్యార్థి వీసాలూ, ఎక్చ్సేంజ్ విజిటర్ వీసాల ఇంటర్వ్యూలూ మళ్లీ చెప్పేవరకూ నిలిపేయాలని అమెరికా విదేశాంగ శాఖ తన దౌత్య కార్యాలయాలకూ, కాన్సుల్ కార్యాలయాలకూ ఆదేశాలిచ్చిందన్న కథనాలు గుప్పుమనడంతో అందరూ ఆందోళన పడుతున్నారు. దీనిపై విదేశాంగ శాఖ అర కొర వివరణ ఇచ్చింది.వీసా దరఖాస్తుల స్వీకరణ ఆగదట. వాటి ఇంటర్వ్యూలు ఎప్పుడుంటాయో మాత్రం చెప్పలేదు. క్రమబద్ధంగా సాగే ఇంటర్వ్యూలను ఆపేసి దరఖాస్తుల స్వీకరణ కొనసాగిస్తుంటే అవి ఓ కొలిక్కి వచ్చేందుకు ఎంతకాలం పడుతుంది? ఈ జాప్యం వల్ల యువత విద్యాసంవత్సరం నష్టపోయే ప్రమాదం లేదా? అమెరికాలో మాత్రమే చదవాలనుకున్నవారి సంగతలా వుంచి, అక్కడికెళ్లే అవకాశం రానట్టయితే వేరే దేశంలో ప్రయత్నించాలనుకునేవారి గతేమిటి? అమెరికా సంగతి తేలేసరికి వేరేచోట గడువు ముగిసిపోయే ప్రమాదం లేదా! కుప్పలు తెప్పలుగా వచ్చిపడిన దరఖాస్తులను తాజా నిబంధనలకు అనుగుణంగా జల్లెడ పట్టడానికి ఇప్పుడున్న సిబ్బంది సరి పోతారా? పోనీ అందుకోసం భారీయెత్తున సిబ్బందిని మోహరిస్తారా? వీటికి జవాబు లేదు.సరిగ్గా వీసా ఇంటర్వ్యూలు నిలిపేయటానికి ముందురోజు అమెరికా ప్రభుత్వం భారతీయ విద్యార్థులకు చేసిన హెచ్చరిక గమనిస్తే అక్కడి వాతావరణం ఏమంత మెరుగ్గా లేదని తెలుస్తుంది. ఇప్పటికే అమెరికాలోని విద్యాసంస్థల్లో చదివేవారు తరగతులు ఎగ్గొట్టినా, మధ్యలో విరమించు కున్నా, ఎంపిక చేసుకున్న ప్రోగ్రాంను చెప్పాపెట్టకుండా వదిలేసినా భవిష్యత్తులో వీసాలకు అర్హత కోల్పోతారన్నది దాని సారాంశం. వేరే దేశానికి పోయినప్పుడు అక్కడి నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే. ఉల్లంఘనలను ఎవరూ సమర్థించరు. అత్యధికులు చదువుల కోసం బ్యాంకు రుణాలు తీసుకుని అక్కడికి వెళ్తారు. మనుగడకు అవసరమైన డబ్బు సంపాదనపై దృష్టి పెడతారు. ఇది నిబంధనలకు విరుద్ధమే కావొచ్చు... కానీ అలాంటి తప్పులకు సైతం 'పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం' మాదిరి ఏకంగా దేశం నుంచి పంపేయటం ఎంతవరకూ సబబు? దరఖాస్తుదారుల రాజకీయ అభిప్రాయాలేమిటో తెలుసుకునేందుకు వారి సోషల్ మీడియా ఖాతాలు తనిఖీ చేస్తారన్న వార్త చాలామందిని కలవరపరుస్తోంది. ఇన్ని శతాబ్దాల చరిత్రలో విద్యా ర్థులకుండే రాజకీయాభిప్రాయాల వల్ల అమెరికా నష్టపోయింది లేదు. ఆ యూనివర్సిటీల్లో చదువు కున్న మన ప్రముఖుల్లో మన్మోహన్ సింగ్, సుబ్రహ్మణ్యస్వామి, కపిల్ సిబల్, శశిథరూర్, చిదంబరం, రాహుల్‌గాంధీ, జ్యోతిరాదిత్య సింధియా, మహువా మొయిత్రా, సల్మాన్ ఖుర్షీద్, అఖిలేశ్ యాదవ్, జైరాం రమేష్ తదితరులున్నారు. అనేకమంది పేరెన్నికగన్న పారిశ్రామికవేత్తలు, సాఫ్ట్‌వేర్ రంగ నిపుణులు అక్కడ చదివి అక్కడే సంస్థలు స్థాపించి లక్షలమందికి ఉపాధి కల్పించారు. వారి వల్ల అమెరికా బాగుపడిందేగానీ చెడిందెక్కడ? ఈ చరిత్ర ట్రంప్‌కు తెలిసేదెలా? చెప్పేదెవరు? చదువులకైనా, ఉద్యోగాలకైనా అమెరికా వైపు చూడటానికి కారణం అక్కడి స్వేచ్ఛాయుత, వైవిధ్యభరిత సంస్కృతి. ప్రామాణిక విద్య లభించటం, విభిన్నంగా ఆలోచించటానికీ, మెరుగైన ప్రాపంచిక దృక్పథం ఏర్పర్చుకోవటానికీ అవకాశం ఉండటం. పర్యవసానంగా ఎక్కువ లాభ పడింది అమెరికాయే. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో ఆనాటి సోవియెట్‌పై కావొచ్చు, అనంతరకాలంలో చైనాపై కావొచ్చు మేధారంగంలో పైచేయి సాధించేందుకు ఇవన్నీ తోడ్పడ్డాయి.దేశ ఆర్థిక పురో గతిలో చదువుల కోసం వెళ్లినవారి పాత్ర కీలకం. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో వలస ప్రజలూ లేదా వారి సంతతి నెలకొల్పిన సంస్థల వాటా గణనీయం. ఈ సంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థకు ఏటా వందల కోట్ల డాలర్లు ఆర్జించి పెడుతున్నాయి. వీటన్నిటినీ విస్మరించి ట్రంప్ ప్రతిదాన్నీ తలకిందులుగా చూస్తున్నారు.తన ప్రియమైన ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాల్లో సాగిన నిరసనోద్యమాలు ఆయనకు ఆగ్రహం తెప్పించినట్టున్నాయి. తప్పుడు నిర్ణయాల వల్ల అంతిమంగా నష్ట పోయేది అమెరికాయే. ఇకపై యువత యూరప్ వైపు దృష్టి సారిస్తారు. ఫలితంగా అమెరికా విశ్వ విద్యాలయాల ఆర్జన పడిపోతుంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. ఊపిరాడనీయని అక్కడి వాతావరణం చివరకు అందరూ ఆ దేశం నుంచి నిష్క్రమించటానికే దారితీస్తుంది.

# కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

మొదటిపేజీ తరువాయి
ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు.

చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్దలు కొట్టినట్లు- చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముంది. భారాసకు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌అంశంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. యుద్ధం చేసే ధైర్యం, దమ్ము ఉంటేనే మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. యుద్ధం అనేది మాటలతో మాట్లాడేది కాదు.. అది చేసేటోనికి తెలుస్తుంది. రేవంత్ రెడ్డిది నెత్తి కాదు, కత్తి కాదు.. అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశం ఏం అనుకుంటుందో మోడీకి తెలుసు. మోడీ నాయకత్వం ఎలా ఉంటుందో భారత ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను మోడీ నేతృత్వంలో భారత్‌కు కలిపే ధైర్యం బీజేపీకే ఉందని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో మాట్లాడే విషయం కాదు.. మోడీ ప్రభుత్వం పీఓకేను భారత్‌లో కలపడం కచ్చితంగా చేస్తుంది. పాకిస్తాన్ త్వరలో రెండు ముక్కలు అవుతుంది. బలూచిస్తాన్ ఏర్పాటవుతుందని ఆయన అన్నారు. ఇక రాఫెల్‌పై అసత్య ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల అలవాటుగా మారింది. ఇప్పటివరకు ఒక్క రాఫెల్ కూడా కూలలేదు. అవాస్తవాలు చెబితే చట్టపరమైన చర్యలు తప్పవు. కేసులు పెట్టి బొక్కలేస్తాం అని రఘునందన్ హెచ్చరించారు. భారత్ సైన్యం వెనుక మేము ఉన్నామని, వారికి మద్దతుగా నిలబడతామని చెప్పేందుకే తిరంగ ర్యాలీలు నిర్వహించినట్లు- ఆయన అన్నారు. రేవంత్, రాహుల్ లకు నిజంగా ధైర్యం ఉంటే ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహించి వెళ్లాలని చెప్పండి. అలా పంపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అందుకు సైన్యంలో లేటరల్ ఎంట్రీ ఉంది. కానీ, నాయకులు దానికి అర్హతను చూపించాలి. రాజకీయ లబ్ధికోసం మాట్లాడడం మంచిది కాదని రఘునందన్ రావు అన్నారు.

## 2004లోనే చంద్రబాబు చరిత్ర ముగిసింది: జగదీష్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి
2004లోనే తెలంగాణలో చంద్రబాబు చరిత్ర ముగిసింది. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం 26వేలలోపే ఉంది. 2014 నుంచి ఆంధ్రలో చంద్రబాబు ఐదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. అన్ని రంగాలు అభివృద్ధిలో దూసుకుపోయాయి.ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ నాడు తెలంగాణాలో 1.12 లక్షల తలసరి ఆదాయం ఉంటే.. కేసీఆర్ పాలనలో 3.70 లక్షలకు వచ్చింది. చంద్రబాబు.. నిజంగా మీ పరిపాలన గొప్పదే అయితే.. ఏపీ ఆదాయం ఎందుకు పెరగడం లేదు?. ఆంధ్రప్రదేశ్ మీద మీకు ప్రేమ లేదా?. ఎందుకు అభివృద్ధి చేయడం లేదు. ఎప్పటికైనా హైదరాబాద్‌కు రావాల్సిందే కాబట్టి ఆంధ్రను వాడుకుని వదిలేద్దామనుకుంటున్నావా?. చంద్రబాబు దీనికి సమాధానం చెప్పాలి' అని వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్: దాబాలో రూ.3 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

మొదటిపేజీ తరువాయి
కుక్‌గా పని చేసే వికాస్ సోహు.. రాజస్థాన్ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి అమ్ముతున్నాడు. దాబాకు వచ్చే కస్టమర్లకు మాత్రమే మాత్రమే అమ్ముతున్నారని సీపీ తెలిపారు.
నిందితుడు ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని.. అతని కాంటాక్ట్ ఆధారంగా కస్టమర్స్‌పై దృష్టి పెట్టామని సీపీ వెల్లడించారు. మధ్యప్రదేశ్, హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులతో లింక్స్ ఉన్నాయని.. ఈ కేసులో రూ.89,700 నగదు, రూ. 30 వేల విలువైన మూడు మొబైల్ ఫోన్లు, వేయింగ్ మిషన్, ప్యాకింగ్ కవర్ ప్యాకెట్ సీజ్ చేశామని సీపీ తెలిపారు. ధూల్‌పేట్‌కు చెందిన సలీమ్, మహేశ్వరానికి చెందిన రాజు, మధ్యప్రదేశ్‌కి చెందిన మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సీపీ వెల్లడించారు.

## 'ఈటెల బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారు'

మొదటిపేజీ తరువాయి
బీజేపీలో ఎవరికి ఎంత ప్యాకేజ్ అందిందో బహిర్గతం చేయాలన్నారు మహేష్ గౌడ్. ఎంపీ ఈటెల రాజేందర్ బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పని చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం కమిషన్ నోటీసుల తర్వాత హరీష్ రావు, ఈటెల సమావేశమయ్యారని, ఈ భేటీలో ఈ భేటీ లో కేసీఆర్ తో ఈటెల ఫోన్ లో మాట్లాడారంటూ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

### ట్రంప్‌కు భయపడే యుద్ధం ఆపేశారా?

ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ పై యుద్ధానికి దిగిన భారత్.. మధ్యలో యుద్ధాన్ని ఆపడానికి కారణమేంటని ప్రశ్నించారు మహేష్ గౌడ్. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడే యుద్ధాన్ని మధ్యలో ఆపేశారా? అంటూ నిలదీశారు.'యుద్ధంను మధ్య లో ఎందుకు ఆపారు.ట్రంప్ జోక్యం పై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు.పాకిస్థాన్- భారత్ యుద్ధంలో దేశం సాదించింది ఏంటి?, పోగుట్టుకుంది ఏంటో దేశ ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు. యుద్ధం అంటే ఇంధిరా గాంధీ గుర్తుకు వస్తారు. కొన్ని వందల సర్జికల్ స్ట్రైక్స్ ఇంధిరా గాంధీ హాయాంలో జరిగాయి... కానీ ఎప్పుడూ రాజకీయం చేయలేదు' అని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

మొదటిపేజీ తరువాయి
కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోడీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సమానమైన ఇంజినీరింగ్ అద్భుతం కాళేశ్వరం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్యం?' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు.తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు వివరించారు.

## 'కాంగ్రెస్‌కు ముని మనవడు వయస్సున్న పార్టీ మీది"

మొదటిపేజీ తరువాయి
చరిత్ర పై చర్చ చేసే దమ్ము ఉందా?, గాంధీ కుటుంబం ఏలిన రోజు... బీజేపీ లో ఇప్పుడు విమర్శిస్తున్న వారు ఇంకా పుట్టలేదు. స్వాతంత్ర్య వచ్చిన నాడు పరిస్థితులు ఎలా ఉండెనో ఎవరికి తెలుసు.నెహ్రూ ప్రధాని అయిన తర్వాత 545 సంస్థానాలకు భారత్‌లో విలీనం చేశారు. మీకు ఎవరు దిక్కు లేక సర్దార్ పటేల్ మావాడు అంటున్నారు.

### కాశ్మీర్‌ను కాపాడింది నెహ్రూనే..

కాశ్మీర్ భారత్ నుంచి విడిపోకుండా నెహ్రూ కాపాడాడు. బీజేపీ నేతలకు ఆదిత్య 369 సినిమా లోలాగ టైం మిషన్ లో వందేళ్లు వెనక్కి తీసుకుపోవాలి. బీజేపీకి ఎజెండా లేదు... కాంగ్రెస్ సముద్రం లోని ఒక బిందె నీళ్లు తీసుకొని జీవిస్తున్నారు. ఆ బిందెడు నీళ్లే సర్దార్ వల్లబాయి పటేల్' అంటూ జగ్గారెడ్డి పేర్కొన్నారు.

### గాంధీ భవన్ అటెండర్ పోస్ట్ ఇచ్చినా పనిచేస్తా

కొత్త కమిటీ ల కూర్పు చాలా అద్భుతంగా ఉంది. సామాజిక న్యాయం ప్రాధాన్యత ఇచ్చారు. పీఏసీ కమిటీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరు పెడితే అయిపోతుండే. జగ్గారెడ్డికి ఏ కమిటీలో ఇచ్చినా సంతోషమే. గాంధీ భవన్ అటెండర్ పోస్ట్ ఇచ్చినా పనిచేస్తా. జానారెడ్డి ఉన్న కమిటీ లో నాకు అవకాశం ఇచ్చారంటే నాకు ప్రమోషన్ ఇచ్చినట్లే.' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## ఫ్లై ఓవర్‌పై వాహనదారుడికి ఫిట్స్.. మంత్రి సీతక్క మానవత్వం

మొదటిపేజీ తరువాయి
అయితే ఇప్పుడు అధికారంలో ఉండి, మంత్రి పదవిలో ఉన్న సీతక్క.. ఓ వాహనదారుడి పట్ల మానవత్వం చాటుకున్నారు.
హైదరాబాద్ నగరంలో నిత్యం ఎంతో రద్దీగా ఉండే పంజాగుట్ట ఫ్లై ఓవర్ మీద ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోతే, అటువైపుగా వెళ్తున్న సీతక్క దానిని గమనించారు. వెంటనే ఆ వాహనదారుడి వద్దకు వెళ్లి తాళం చెవిని చేతిలో పెట్టారు. అంతేకాకుండా ఆ వాహనదారుడు తేరుకునే దాకా అక్కడే ఉండి అతన్ని పర్యవేక్షించారు. అతను తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపించారు సీతక్క.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందించిన తిరుపతిరెడ్డి

**నారాయణపేట ప్రతినిధి (మన వెలుగు) మే 30**

నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను కోస్గి మండలంలోని ముక్తిపా డు,ముంగిమళ్ళ, లోది పోరు, కొత్తపల్లి, చెన్నారం, బోలోనపల్లి, మరియు ముశ్రీఫా గ్రామానికి చెందిన కారుకొండ కిష్టమ్మ,మీర్జాపురం లక్ష్మి,హసీనా బేగం, రాబియా బేగం,పిల్లి వెంకటమ్మ,తదితర లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను అందజేశారు, ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎల్లవేళలా రైతులకు పేదలకు అందుబా టులో ఉంటుందని, ఇంతవరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు భరోసా, మరియు, రైతు రుణమాఫీ ఉచిత గ్యాస్ సిలిండర్,ఉచిత కరెంటు,



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నామని, మరియు సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ నియోజకవర్గాలకు మించి కొడంగల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందతుందని, చెండడానికి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, సహకరిం చాలని కోరారు, ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, కాడ



ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మైపాల్ రెడ్డి (రాజు ), ముశ్రీఫా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయన్న గౌడ్,మండల మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షుడు అబీబ్, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడి పిలుస్తుంది రా కదలిరా

**- బడి మనదే బాధ్యత మనదే**
**- ప్రభుత్వ బడి ప్రజల బడి**
**- గుండంరాజుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బడి బాట కర పత్రిక ఆవిష్కరణ**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 30 :**

సర్కార్ బడి పిలుస్తుంది రా కదలిరా అంటూ ఉపాధ్యాయులు సాదరంగా విద్యార్థులను ఆహ్వానిస్తున్నారు మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బడి బాట కరపత్రిక ను




ఆవిష్కరించారు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ముందస్తు బడి బాట కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించారన్నారు, ఈ సారి ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావడంతో ప్రతి ఏడాది జూన్ లో నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని ఈ సారి ఏప్రిల్ 23నే మొదలు పెట్టారు విద్యాశాఖ సూచనల మేరకు ఉపాధ్యాయులు ప్రచారంలో వేగం పెంచారు ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం ద్వారా ప్రయోజనాలు అనుభవజ్ఞులైన టీచర్లు ఉచిత యూనిఫాం పుస్తకాలు మధ్యాహ్న భోజనం ఇలా అన్ని ఉపయోగాలను ప్రజలకు వివరిస్తూ ప్రైవేటు పాఠశాలల ధీటుగా టీచర్లు ప్రచారం సాగిస్తున్నారుగ్రామ పంచాయితీ జన సమీకరణ ఉన్న ప్రాంతాల్లో స్వయం సహాయక బృందం సభ్యులు,పిల్లల తల్లిదండ్రులు, అంగన్ వాడి ల సహకారంతో కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్,మాజీ సర్పంచ్ పట్ల సలిమాగంగన్న,మూల రంజిత్ రెడ్డి, దొంతు స్టాలిన్, రాపాక మధుఅంగన్వాడీ టీచర్లు,జ్యోతి సంధ్యారాణి,సుమలత,గ్రామ యువజన విభాగం నాయకులు తూము నరేష్,మూల గణేష్, తదితరులు పాల్గొన్నారు

# లబ్ధి దారులకు కళ్యాణలక్ష్మిషాది ముభారక్,చెక్కుల పంపిణీ

**- డోర్నకల్ శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 30 :**

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి ఇంటా అభివృద్ధి చేకూరేలా ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులకు నాంది పలుకుతున్నాయనీ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు డోర్నకల్ నియోజక వర్గం లోని దంతాలపల్లి,నరసింహులు పేట,మరిపెడ,కురవి, సిరోలు,డోర్నకల్ పలు మండలాలో పర్యటించి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు అందించడమే కాక, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అత్యవసర ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ



హౌసింగ్ పథకం కింద పలువురు లబ్ధిదారులకు గృహ నిర్మాణ పట్టాలను పంపిణీ చేయగా, రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువతకు ఉపాధి అవకాశాల బాటలో దారి చూపించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూఇవాళ రాష్ట్రం లో పల్లె ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు వెలువడుతున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల ప్రయోజనాలు అందేలా



మేము శ్రమిస్తున్నాం. పేదల ఆశలు తీరేలా, వృద్ధుల గౌరవాన్ని కాపాడేలా, యువత భవిష్యత్తును నిర్మించేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలతోపాటు ఉంది. ఇది సేవా పథంలో మా నిరంతరయాత్ర."అని పేర్కొన్నారు కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు, గ్రామస్తులు డాక్టర్ రామచంద్రు నాయక్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, తనివితీరా అభినందనలు తెలిపారు. పథకాల ద్వారా అందిన సహాయం తమ జీవితాల్లో వెలుగులు నింపిందని వారు భావోద్వేగంతో చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

# మహిళను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదు

**- 2000 రూపాయల జరిమాన**
**- నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరు**
**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**గొల్లపెల్లి (మన వెలుగు) మే 30 :**

గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెంగలాపూర్ గ్రామ శివారులో ఎవరో గుర్తు తెలియని మహిళ యొక్క మృతదేహం కనిపించగా స్థానికులు పోలీసులకు సమా చారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మొదటగా గుర్తు తెలియని మహిళా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.దర్యాప్తులో భాగంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంఘటన స్థలంలో దొరికిన ఆధారాలు ఒక పర్సు అందులో గల పాన్ బ్రోకెర్ యొక్క అడ్రస్ ద్వారా దర్యాప్తు ప్రారంభిం చగా సదరు మహిళ హైదరాబాద్ కు చెందిన మంద స్వప్న 29 సంవత్సరాలు కూలి పనులు చేస్తు జీవిస్తుండేది. తన యొక్క భర్త 14 సం, క్రితం తనని విడిచి పెట్టి వెళ్ళాడు. 2018 అక్టోబర్ 19న మంద స్వప్న జగిత్యాల దగ్గర గల లక్ష్మిపూర్ గ్రామానికి తను ప్రేమించిన వ్యక్తి నక్క వంశీ పెళ్లి చేసుకుందాం రమ్మని అంటున్నాడని కాలనీ వాళ్ళకు చెప్పి వెళ్ళడం జరిగింది. ఆమె ఇంటి నుండి వెళ్ళేటపుడు నీలి మరియు గోధుమ రంగు టాపు మరియు నీలి రంగు ప్యాంటు, నీలి రంగు మరియు గోదుమ రంగు గల దానిపై పూలు కలిగిన చున్ని వెసుకుని వెళ్ళినది. ఆమె లక్ష్మీ పూర్ వెళ్ళడానికి డబ్బులు లేకుంటే తన దగ్గర ఉన్న వెండి వస్తువుని పాన్ బ్రోకెర్ వద్ద తాకట్టు పెట్టి వచ్చిన రూపాయ లతో వెల్లిపొయినదని కాలనీ వాళ్లు చెప్పిన ఆధారాలతో నిందితుడు నక్క వంశీని (24) లక్ష్మీపూర్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లి కార్జున్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితుడు నక్క వంశీకి జీవిత ఖైదీలతో పాటు 2000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ కేసులో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కొర్టులో ప్రవేశ పెట్టి శిక్షలు పడటానిక కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ మలికార్జున్ అదే విధంగా పోలీస్ శాఖ తరపున నేరపరిశోధన అధికరులైన ధర్మపురి సిఐలు లక్ష్మీ బాబు,కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్ఐ జి.శ్రీకాంత్, కిరణ్ కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి గారు సూచించారు.

## మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా రక్త దానం

**మెట్ పల్లి (మన వెలుగు) మే 30 :**

మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన రాష్ట్ర మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా మెట్పల్లిలో శ్రీ సాయి శ్రీనివాస హాస్పిటల్లో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు సుమారు 100 మంది పైగా ఉచితంగా వైద్యులు డా. వెంకట సాయి డా.బెజ్జరపు శ్రీనివాస్ జనరల్ కంటి వైద్య సేవలు



అందించారు వారికి మందులు కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హాఫీజ్ ఇల్లెందుల రాజు,కంబ సురేష్,పొట్ట ప్రేమ్ కుమార్, హాస్పిటల్ డైరెక్టర్ అవుట్ల లక్ష్మణ్,మనీషా,సోనీ,సింధు తదితరులు పాల్గొన్నారు

# తండ్రిని హతమార్చిన కొడుకు



**జగిత్యాల (మన వెలుగు) మే 30 :**

మేడిపల్లి కన్న కొడుకే తండ్రిపాలిట కాలయాముడై తలపై మోది హతమార్చిన సంఘటన మేడిపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన అంగడి నర్సయ్యకు ఒక కొడుకు వెంకటేష్,కూతురు సంతానం.గురువారం మధ్యాహ్నం నర్సయ్య ఇంట్లో నిద్రిస్తుండగా కొడుకు వెంకటేష్ సిమెంట్ దిమ్మిస తో తలని ఛిద్రం చేసి హతమార్చాడు..తండి కొడుకులు ఆస్తి వివాదాలు హత్యకు కారణంగా గ్రామస్తులు భావిస్తున్నారు.. మృతుడి కూతురికి వివాహం కాగా హంతకుడు అవివాహితుడు.. సంఘటన స్థలాన్ని మెట్పల్లి డి.ఎస్.పి రాములు, కోరుట్ల సీఐ సురేష్ బాబు పరిశీలించారు హత్య సంఘటనపై గ్రామస్తులలో భిన్నాభిప్రాయాలు, అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి.ఎస్ఐ మిట్టపల్లి సుప్రియ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ ఈదమ్మ తల్లి జాతరకు భారీగా తరలివచ్చిన జనం



**దౌల్తాబాద్ (మన వెలుగు) మే 30 :**

మండల కేంద్రంలో వెలసిన శ్రీ ఈదమ్మ దేవత జాతర కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు జల్దీ కార్యక్రమం గావించి తదుపరి అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తారు ఈ జాతర మహోత్స వానికి అధికసంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. ఈరోజు రాత్రి నుండి రేపు సాయంత్రం వరకు రేటపట్ల కార్యక్రమం జరుగును.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు యువకులు హాజరైనారు. శ్రీ ఈదమ్మ తల్లి జాతరకు దౌల్తాబాద్ ఆడపడుచులు వచ్చి తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రతి ఏటా జరిగే శ్రీ ఈదమ్మ తల్లి ఉత్సవాలు ఈ సారి ఘనంగా జరిగాయి. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు.

# త్వరలో 3 సబ్ స్టేషన్ల ప్రారంభం

**వేసవిలో ప్రజలకు కోతల్లేని నాణ్యమైన విద్యుత్తు అందించాం**
**వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ పంపిణీ**
**టెండర్ దశలో మరో నాలుగు సబ్ స్టేషన్లు**
**ఐలాపూర్ లో 100 కోట్లతో 220/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి కసరత్తు**
**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరువు నియోజకవర్గంశరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని డిఈలు, ఏడిఈలతో విద్యుత్ సరఫరా, పంపిణీ అంశాల పైన ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించామని తెలిపారు. ఇందుకు సహకరించిన అధికారులను ఆయన అభినందించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇనుప స్తంభాలు వెంటనే తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు వేలాడే పరిస్థితిలో ఉంటే నూతన తీగలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతనంగా రామచంద్రాపురం, అమీన్పూర్ గోశాల, చక్రపురి కాలనీల పరిధిలో 15 కోట్ల రూపాయలతో 33/11 కెవి సామర్థ్యంతో సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, అతి త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు పటాన్చెరు మండలం పోచారం, సింఫనీ కాలనీ, రామేశ్వరం బండ, గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్ల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించడం జరిగిందని.. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. తెల్లాపూర్ పరిధిలో 33/11 కెవి సబ్స్టేషన్ నిర్మాణ దశలో ఉందని తెలిపారు.అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో భవిష్యత్తు అవసరాల కోసం. ఐలాపూర్ పరిధిలో 100 కోట్ల రూపాయలతో 220/33 కెవి సబ్ స్టేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులో భాగంగా రామచంద్రపురం, భారతీ నగర్, పటాన్చెరు డివిజన్లో పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు కోసం సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఈ సమావేశంలో డి ఈ భాస్కరరావు, ఏ డి ఈ లు సంజీవ్, దుర్గా ప్రసాద్, తులసి రామ్, తదితరులు

# ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి,రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి

- పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పరిరక్షణకై ఐక్యంగా పోరాడి కాపాడుకుందాం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ





జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని,రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని ఈ కుట్రలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడి చట్టాన్ని పరిరక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,చట్టపరిరక్షణ కోసం వందలాది మంది కార్మికులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అనంతరం జిల్లా పరిపాలన అధికారి జగన్ కి మెమోరాండం ఇచ్చిన అనంతరం ధర్నాలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు.నిధులు తగ్గించడం,పని దినాలు తగ్గించడం,జాబ్ కార్డులు ఇవ్వకపోవడం,కూలీ రేటు పెంచకపోవడం,చట్టంలో ఉన్న వాటిని అమలు చేయకుండా మౌలిక వసతులను తగ్గించడం మోడీ ప్రభుత్వం నిత్యము కొనసాగిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు.కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ పనులకు పోతే డబ్బులు రావని భయాన్ని కార్మికులలో సృష్టిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు.మున్సిపల్ పట్టణాల్లో,నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించి పేదలకు,వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని,జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని,ఉపాధి హామీలో పనిచేస్తున్న భార్యాభర్తలకు గడ్డపార,తట్ట,పారా,కొడవలి,గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని,పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి విధిగా అందించాలని కోరారు.పని ప్రదేశంలో నీడ కోసం టెంట్,ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని,2025 జనవరి నుండి బందు చేసిన (నిలుపుదల చేసిన) నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి.జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను,ఖాళీగా ఉన్న ఏ.పి.ఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రానున్న కాలంలో ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కొనసాగిస్తామని నర్సింహ పాలకులను హెచ్చరించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇప్పటికైనా సమ్మర్ అలవెన్సులు,నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని,ఆధార్ కార్డుతో లింక్,ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు,కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని అన్నారు.కార్మికులు చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.వాచర్లను,సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని,సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని,అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు.పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని,పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని,పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసిన 10,517 మందికి వెంటనే డబ్బులు ఇవ్వాలని,20 గుంటల లోపు భూమి ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసి 12 వేల రూపాయలు ఇవ్వాలని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు.కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు ఉధృతంగా పోరాటాల నిర్వాహణకు సిద్ధం కావాలని యాదగిరి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి,గుంటోజు శ్రీనివాస్ చారి,పల్లెర్ల అంజయ్య,కూకుట్ల చొక్కా కుమారి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జెరాములు,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ పాల్గొని మాట్లాడగా. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్,జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య,కొండాపురం యాదగిరి, సిలివేరి ఎల్లయ్య, దొడ్డి బిక్షపతి, బోయ యాదయ్య, మెతుకు అంజయ్య,మానె సాలయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, వల్లంబట్ల శ్రీనివాసరావు, చింతకాయల నర్సింహ, గాడి శ్రీనివాస్ తో పాటు జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, జంగయ్య, పబ్బోజు రాధమ్మ, రామలీల, యాదమ్మ, లక్ష్మమ్మ, అనురాధ, పద్మ, బుచ్చమ్మ, సరూప తదితరులు పాల్గొన్నారు.

# బోరబండ లో కాంగ్రెస్ నాయకుల వేధింపులకు బి ఆర్ ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్ ఆత్మహత్య



కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేధింపుల వల్ల అమాయకుడు బలవడం అత్యంత అవమానవీయం... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బోరబండ డివిజన్ బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్దార్... కాంగ్రెస్ కార్పొరేటర్ వేధింపులు వల్ల ఆత్మహత్య చేసుకోవడం ఎంతో కలచివేసిందని.. గత కొన్ని నెలలుగా సర్దార్ ని పలు రకాలుగా వేధిస్తున్నారని.. 15 రోజుల క్రితం సర్దార్ ఇంటిని సైతం కూల్చి వేయించారు అని.. అన్ని వైపుల నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు... రెండున్నర ఏళ్ల వయసున్న పిల్లలు ,భార్య అనాధలు అయ్యారని ఇలా అమాయక ప్రజలను వేధిస్తూ రాక్షసుల్లా పీడిస్తున్న ఇలాంటి నాయకులను క్షమించరాదని. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని.. ప్రజలు కూడా వీరి అరాచకాలను గమనిస్తున్నారని తొందరలోనే ఇటువంటి నాయకులకు ముగింపు పలికే రోజు వస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు....బిఆర్ఎస్ పార్టీలో పది సంవత్సరాలు అధికారులు అనుభవించి కాంగ్రెస్కు వెళ్ళిన నాయకులే ఈ అరాచకాలు చేస్తున్నారు అని ..పిసిసి అధ్యక్షుడు గమనించాలి అని అన్నారు..కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న, మధ్య తరగతి కుటుంబాలు ఇల్లు కట్టుకుంటే స్వాగతించాం అని... ప్రతి సోమవారం ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డింగ్ లపై పిర్యాదులు చేయడం... బెదిరించి నిర్మాణదారుల వద్ద డబ్బులు దండుకోవడం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి నా అని ఎద్దేవా చేసారు... శేరిలింగంపల్లిలోని అయ్యప్ప సొసైటీలో ఎలాంటి పర్మిషన్లు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే ఎందుకు కూల్చివేతలు చేపట్టలేదు అని.. బిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్ మృతికి కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలి అని అన్నారు...అలగే ఫతేనగర్ బ్రిడ్జి కోసం నాటి మంత్రి కేటీఆర్ నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు అని గుర్తు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం పోవడం వల్లే మొన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి అని అన్నారు.. ఎట్టి పరిస్థితుల్లో ఫతే నగర్ బ్రిడ్జి మరియు అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని.. లేని ఎడల బ్రిడ్జి వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు...ప్రజల పక్షాన పోరాడతాము అని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



బీబీనగర్,రహీంఖాన్ గూడ గ్రామాల పొట్ట-మంచాల వారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు వర్నిక (ఊర్మిల) వినోద్ కుమార్(డీజే చందు)లను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి వాస్తవ్యులు కొలను అలివేలు - పద్మారెడ్డి దంపతుల కుమారుడు హరీష్ రెడ్డి - ప్రసన్నల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ వేడుకలలో మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి,మండల పరిషత్ మాజీ ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, నాయకులు లోకదాసు ఉప్పలయ్య, గోలి సంతోష్ రెడ్డి,దళిత బహుజన నాయకులు పొట్ట వెంకటేష్, పొట్ట నర్సింగ్, శ్రీనివాస్, మంచాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ లతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించిన ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజక వర్గం కార్పొరేటర్ లతో శుక్రవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారు అని.వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారు అని...వారికి అండగా ఉండాలి అని తెలిపారు. బి ఆర్ ఎస్ పరిపాలన లో కెసిఆర్ నాయకత్వం లో ఎపుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదు అని అన్నారు.. పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అని అన్నారు...ఈపాటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారు అని .నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు...ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా...కార్పొరేటర్లు... ముద్దమ్ నరసింహ యాదవ్,ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్,జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి,పగడాల శిరీష బాబురావు..మందడి శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్... పగడాల బాబురావు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి



బీబీనగర్ పట్టణానికి చెందిన బీజేవైఎం నాయకులు పొట్ట ఉదయ్ కుమార్ సోదరి పొట్ట వర్ణిక (ఊర్మిళ) - వినోద్ కుమార్ ( డీజే చందు) ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పొట్ట నవీన్ కుమార్,పొట్ట వెంకటేశ్వర్లు,పొట్ట మహేష్,పొట్ట నర్సింగరావు,పొట్ట ప్రేమ్ కుమార్,బాలు నాయక్,బిచ్చ నాయక్,పొట్ట ప్రేమ్,మధు,భాను తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు

వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో పిఏసిఎస్,ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

# సబ్-జూనియర్ బాలికల ఓపెన్ హాకీ సెలెక్షన్లు



సబ్-జూనియర్ బాలికల విభాగానికి సంబంధించిన ఓపెన్ హాకీ సెలెక్షన్లు జూన్ 1వ తేదీ ఆదివారం ఉదయం 8:00 గంటలకు సికింద్రాబాద్‌లోని ఆర్.ఆర్.సి. రైల్వే గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తిరునగరి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.ఈ సెలెక్షన్లలో పాల్గొనదలచిన బాలికలు తప్పనిసరిగా తమ పేరును మే 31 సాయంత్రం లోపు ఐడి కార్డ్, ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తో సంబంధిత జిల్లా హాకీ అసోసియేషన్ ఇన్‌చార్జి కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. సెలెక్షన్లకు హాజరయ్యే బాలికలు గుర్తింపు పత్రంగా ఆధార్ కార్డు లేదా సంబంధిత ఐడీ కార్డును వెంట తీసుకురావలసిందిగా వారు తెలిపారు.


# రామ చంద్ర జ్యువెలర్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరైన తుంగతుర్తి రవి




బోడుప్పల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ చంద్ర జ్యువెలర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆర్ వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జ్యువెలర్స్ యాజమాన్యమైన సంతోష్ చారికి తుంగతుర్తి రవి శుభాకాంక్షలు తెలియజేశారు.వ్యాపార అభివృద్ధి మరియు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలంటూ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు కుటుంబ సభ్యులు,స్నేహితులు,అనేక మంది స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా రోడ్ల పైన చెత్త వేస్తున్న జనలు ఈది గమనించి సిబ్బందికి సమాచారం అందించిన దొడ్ల రామకృష్ణ గౌడ్

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో రోడ్లపైన నిత్యం చెత్త వేయడంతో అక్కడ చెత్త పెరుకుపోవడాన్ని గమనించిన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ జి.ఎచ్.ఎం.సి సిబ్బందికి రాత్రి సమయంలో సమాచారం అందించి, తక్షణమే చెత్తను శుభ్రంచేయించడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ చెత్తను వీధుల్లోనూ, కాలువలోను, చెరువుల్లోనూ, రోడ్లమీద వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తెలియచేసారు.





## ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు సరికాదు

### జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్

తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ ఛైర్మన్ దిల్ రాజు, జ్యూరీ ఛైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.

## ముగ్గురు హీరోల భైరవం

## తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు- శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్లై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లిష్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్ఫై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టు-కునేలా తీర్చిదిద్దారు. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టు-కోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు. కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఫోర్స్ ఫుల్ గా అనిపిస్తాయి. గరుడన్ సమస్య కొత్తదనం లేని స్క్రీన్ ప్లే. తెలుగులోనూ అదే మైనస్ గా కనిపించింది. ఒక దశలో కథ ఊహకు అందిపోతుంది. అయితే మాస్ కమర్షియల్ సినిమాలని ఇష్టపడే ఆడియన్స్ కావాల్సిన కంటెంట్ అయితే ఇందులో వుంది.సినిమా డీసెంట్ గా వుంది. శ్రీచరణ్ బీజీఎం బావుంది. యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది. పాటలు రిజిస్టర్ కాలేదు. హరి కెమరా వర్క్ సినిమాకి మంచి ఫీల్ ని తీసుకొచ్చింది. గుడి సెట్ రియల్ గా వుంది. ఎడిటర్



## వినాయక చవితికి మాస్ జాతర

రవితేజ కెరీర్‌లో మైలురాయిలాంటి చిత్రం 'మాస్ జాతర' వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. రవితేజ 75వ చిత్రమిది. శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. 'ధమాకా' తర్వాత ఆ ఇద్దరూ జంటగా నటిస్తున్న చిత్రమిదే. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. "థియేటర్లకు అసలు సిసలు జాతర సందడిని తీసుకు రానున్న చిత్రమిది. వాణిజ్య హంగులతో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అలరించనుంద"ని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: విధు అయ్యన్న, మాటలు: నందు సవిరిగాన, కళ: శ్రీనాగేంద్ర తంగాల.



## కోహ్లీ లైక్‌తో అవ్‌నీత్‌కు ఫాలోవర్స్..

## స్పందించిన రకుల్ ప్రీత్ సింగ్

ఇన్‌స్టాలో నటి అవ్‌నీత్‌కౌర్ ఫ్యాన్ పేజీలోని ఓ పోస్ట్‌ను కోహ్లీ లైక్ చేయడం సోషల్ మీడియాలో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీనిపై విరాట్ క్లారిటీ ఇచ్చినప్పటికీ ఇంకా ఈ విషయం గురించి చర్చ సాగుతూనే ఉంది. ఇక కోహ్లీ లైక్ కొట్టిన తర్వాత అవ్‌నీత్‌కు ఏకంగా 2 మిలియన్ల మంది ఫాలోవర్స్ పెరిగారు. దీనిపై నటి రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా స్పందించారు. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె.. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. 'మనం చాలా ఖాళీగా ఉన్నాం' అని అన్నారు. "ఇది చాలా బాధ కలిగించే విషయం. మనమంతా ఇంత ఖాళీగా ఉన్నామా! అతడి లైక్ ఆమెకు 2 మిలియన్ల మంది ఫాలోవర్స్‌ను పెంచింది. అతడు ఉద్దేశపూర్వకంగా లైక్ చేశాడా.. పొరపాటున జరిగిందా అనేది కూడా ఆలోచించలేదు. ఇన్‌స్టాలో పొరపాటున ఒక్కోసారి మన స్నేహితులను కూడా అన్‌ఫాలో అవుతుంటాం. కానీ, కోహ్లీ సెలబ్రిటీ కావడంతో అతడికి సంబంధించిన వ్యక్తిగత విషయాలను కూడా వైరల్ చేస్తున్నారు. ఇది విచారకరం. దీనిపై ఆయన వివరణ కూడా ఇచ్చారు. సెలబ్రిటీలకు సంబంధించిన చిన్న చిన్న విషయాలను కూడా ప్రజలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేస్తున్నారు. నా దృష్టిలో ఇది అనవసరం" అని రకుల్ అన్నారు.నటి అవ్‌నీత్‌కౌర్ ఫ్యాన్ పేజీలోని ఓ పోస్ట్‌ను లైక్ చేయడంపై విరాట్ గతంలో క్లారిటీ ఇచ్చారు. ఇన్‌స్టాలోని ఫీడ్‌ను క్లియర్ చేస్తుండగా పొరపాటున లైక్ బటన్ ప్రెస్ అయిందని అన్నారు. దీనివెనక ఎలాంటి ఉద్దేశం లేదని స్పష్టతనిచ్చారు. దయచేసి అనవసర ఊహాగానాలు సృష్టించొద్దన్నారు. అయితే కోహ్లీ లైక్ తర్వాత అవ్‌నీత్‌కు రెండు మిలియన్ల మంది ఫాలోవర్స్ పెరిగారని.. ఆమెకు ప్రమోషన్స్ కూడా ఎక్కువ వస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఇక రకుల్ ప్రీత్ సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం ఆమె 'ఇండియన్ 3'లో నటిస్తున్నారు.

## మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం

## కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు



మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు (ఃశ-రష ÷ఎరష) ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్ట్‌కు నెటిజన్‌లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా ' అని అడుగుతున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.



## బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...

### అదృష్టగా భావిస్తున్నానన్న బాలయ్య

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థనానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు-న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు-న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు-న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.

## తప్పుచేస్తే..క్షమాపణ కోరేవాడిని: కమలహాసన్



స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్ లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీయ రంగు పులుముకుంది. కమల్ హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి. అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ కన్నా తమిళం గొప్పదనే ప్రయత్నం చేస్తున్నాడని కమల్ హాసన్‌పై విరుచుకుపడుతున్నారు.